بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 15.04.2022 (Telugu)**

# హజ్రత్ అబూబక్ర్ (రజి) ఆపదలు పర్వతములపై పడినచో అవి నేల మట్టలం అయ్యేవి, కాని వారి (రజి) కి ప్రవక్తల మాదిరిగా ఓర్పు ప్రసాదించబడెనని హజ్రత్ ఆయిషా (రజి) తెలిపిరి

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 15.04.2022 తేదీన - మస్జిద్ ముబారక్, ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

**అష్‌హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వహ్‌దహు లా షరీకలహు వ అష్‌హదు అన్న ముహమ్మదన్ అబ్‌దుహు వ రసూలుహు. అమ్మా బఅదు ఫఅవూజు బిల్లాహి మినష్షైతా నిర్రజీమ్- బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం - అల్ హమ్‌దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్ - అర్రహ్మా నిర్రహీం - మాలికి యౌమిద్దీన్- ఇయ్యాక నఅబుదు వ ఇయ్యాక నస్తయీన్ - ఇహ్‌దినస్సిరాతల్ ముస్తఖీమ- సిరాతల్లజీన అన్ అమ్‌త అలైహిం ఘైరిల్ మఘ్‌జూబి అలైహిం వలజ్జాల్లీన్. (ఆమీన్)**

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. గతము కంటే ముందటి ఖుత్బాలో మార్గభ్రష్టులకు వ్యతిరేకంగా హజ్రత్ అబూబక్ర్ (రజి) చేపట్టిన చర్యల ప్రస్తావన జరుగుతుండెను. వివిధ పుస్తక సూచనల ఆధారంగా మార్గభ్రష్టులను వారి మార్గభ్రష్టత వలన కాక వారి తిరుగుబాటు, యుద్ధము వలన హజ్రత్ అబూబక్ర్ (రజి) వారిని శిక్షించారని నిరూపితమయ్యెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కూడ ఈ మార్గభ్రష్టతను కుట్ర, తిరుగుబాటుగా అభివర్ణించిరి. వారు(అ) ఇట్లనిరి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించిన తర్వాత ఇస్లాం, ముస్లిములపై ఆపదలు విరుచుకుపడెను. చాలా దాంబికులు ఇస్లాంను వీడిరి. ఆరోపితుల ఒక వర్గము ప్రవక్తుత్వ ప్రకటన చేసెను. ముసైలమ కజ్జాబ్ వెంట ఒక లక్ష మంది మూర్ఖులు, దుష్టులు కలిసిపోయిరి. తద్వారా కుట్రలు బయటపడెను. విశ్వాసులపై ఒక భీకర భూకంపం వచ్చెను. ఇటువంటి సమయంలో హజ్రత్ అబూబక్ర్ (రజి) ఖలీఫాగా నియమించబడిరి.

హజ్రత్ ఆయిషా (రజి) ఇట్లనిరి. నా తండ్రి ఖలీఫాగా ఎన్నికైనప్పుడు ఆరంభములోనే వారు (రజి) అన్ని రకాల కుట్రలు, బూటకపు ప్రవక్తుత్వ దావాదారుల కార్యాకలాపాలు, దాంబికులైన మార్గభ్రష్టుల తిరుగుబాటును చూసిరి. అనంతరం వారి (రజి) పై పడిన ఆపదలు పర్వతములపై పడినచో అవి నేలమట్టం అయ్యేవి. కాని వారి (రజి)కి ప్రవక్తల మాదిరిగా ఓర్పు ప్రసాదించబడెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. తుదకు అల్లాహ్ సహాయము చేరుకున్నది. బూటకపు సందేశహరులు, మార్గభ్రష్టులు హతమార్చబడిరి. మోసములను అంతమొందించిరి. అల్లాహ్ తఆలా విశ్వాసులను ఆపద నుండి రక్షించెను. వారి భయ స్థితిని శాంతియుతంగా మార్చెను. ధర్మమునకు స్థిరత్వము కలిగించెను. అనేక మందిని సత్యముపై నిలిపెను. మోసకారుల ముఖములు నల్లబడెను. ఇలా తన వాగ్దానము పూర్తి చేసెను. ఈ బాధ తర్వాత విశ్వాసుల హృదయములు ప్రకాశవంతం, ముఖములు ఆనందముగా మారెను. వారు వారి(రి) ని ఒక పవిత్ర ఉనికిగా, ప్రవక్తల వలె దైవ సహాయము పొందిన వారిగా భావించేవారు. ఇదంతా హజ్రత్ అబూబక్ర్ సిద్దీఖ్ (రజి) సత్యము, లోతైన నమ్మకము వలన జరిగెను.

తిరుగుబాటుదారులను అంతమొందించుటకు హజ్రత్ అబూబక్ర్ (రజి) సైన్యమును విభజించి, పదకొండు సైనికాధికారులకు ఇస్లామీయ పతాకములు అందించి వారిని వివిధ ప్రాంతాలకు పంపిరి.

హ్రజత్ ఖాలిద్ బిన్ వలీద్ (రజి)ను తులైహ బిన్ ఖువైలద్, బతాహ్ మాలిక్ బిన్ నువైరహ్‌తో, ముసైలమతో హ్రజత్ ఇక్రమ బిన్ అబూజహల్ (రజి), అన్నీ సైన్యములతో, ఖైస్ బిన్ మక్షూహ్, కందాతో హ్రజత్ ముహాజిర్ బిన్ అబూ ఉమయ్యహ్ (రజి), హ్రజత్ ఖాలిద్ బిన్ మిహ్సన్ ఘులఫాయీ (రజి)ని హమ్‌ఖతైన్‌లో, హ్రజత్ అర్‌ఫజ హుర్‌ముస (రజి)ను ముహ్‌రాలో, హ్రజత్ షర్‌జీల్ బిన్ హసనహ్ (రజి)ను యమామా, కజాఅలోహ్రజత్ తురైహ్ బిన్ హాజిజ్ (రజి)ను మనూసలీమ్, హవాజీన్‌తో, హ్రజత్ సువైద్ బిన్ ముఖ్రిన్ (రజి)ను తహామాలో, హ్రజత్ అలా బిన్ హ్రజమీ (రజి)ను బహ్‌రైన్‌లో తిరుగుబాటుదారులతో తలపడాలని పంపిరి. ప్రతి సైన్యాధ్యక్షునికి హ్రజత్ అబూబక్ర్ (రజి) ఇట్లు ఆదేశమిచ్చిరి. ఎక్కడెక్కడి నుండి మీరు వెళ్తున్నారో అక్కడి బలమైన ముస్లిములను తమ వెంట తీసుకొని, మరికొందరు శక్తివంతులైన ముస్లిములను అక్కడే తమ ప్రాంత రక్షణ కొరకు నియమించండి.

హ్రజత్ అబూబక్ర్ (రజి) గారి ఈ విభజనను ప్రస్తావిస్తు ఒక రచయిత ఇట్లు వ్రాసెను. ఈ కార్యాకలాపాలకు జుల్ ఖిస్స సైనిక కేంద్రముగా నిర్ణయించబడెను. తిరుగుబాదారులను శిక్షించుటకు ఇక్కడి నుండే వివిధ ప్రాంతాలకు ఇస్లాం ప్రణాళికబద్ధమైన సైన్యములు బయలు దేరినవి. సైన్యముల విభజన వాటికి అప్పగించిన ప్రాంతములతో హ్రజత్ అబూబక్ర్ (రజి)కు భౌగోళిక లోతైన విద్య, ఎక్కడెక్కడ జనావాసాలు వున్నాయో, అరబ్ ద్వీప రహదారుల గురించి ఖచ్చితైన అవగాహన వుండెనని తెలుస్తుంది. సైన్యములతో సంప్రదింపులు కూడ చాలా ఉత్తమంగా వుండెను. సైన్యములన్ని పరస్పరం సంప్రదింపులు జరుపుతుండెను. ఇది ఖిలాఫత్ ముఖ్యమైన విజయములలో ఒకటి. ఎందుకనగా ఈ సైన్యములలో నాయకత్వ అనుభవముతో పాటు గొప్ప వ్యవస్థ వుండెను. తిరుగుబాదారులు తమ తమ ప్రాంతాలలో విడి విడిగా వుండిరి. కొన్ని నెలలోనే ముస్లిములందరు అంతమైపోతారని వారు భావిస్తుండిరి. కావున అకస్మాత్తుగా వారి బలము, శక్తిని నామరూపాల్లేకుండా చేయాలని హ్రజత్ అబూబక్ర్ (రజి) సంకల్పించిరి. కావున వారి కుట్ర అధికము కాక ముందే వారిని శిక్షించిరి. వారు తలెత్తి ముస్లిములకు బాధ కలిగించే అవకాశము వారికి ఇవ్వలేదు.

హ్రజత్ అబూబక్ర్ (రజి) తరపున నాయకులను నియమించిన విషయమును ప్రస్తావిస్తు మరొక రచయిత డాక్టర్ అలీ ముహమ్మద్ సలాబీ ఇట్లు వ్రాసిరి. సిద్దీఖ్ అక్బర్ (రజి) కేంద్రమైన మదీనా నగర రక్షణ కొరకు సైన్యములోని కొంత భాగమును తన వద్ద పెట్టుకొనిరి. అలాగే ప్రభుత్వ విషయములలో అభిప్రాయము, సలహా కొరకు పెద్ద అనుచరులలో కొందరిని తమ వద్ద నిలుపుకొనిరి. తిరుగుబాటుదారుల ప్రాంతములలో వున్నటువంటి బలమైన ముస్లిములను తమ వెంట కలుపుకొన్న తర్వాత ఆయా ప్రాంతాల రక్షణ కొరకు కొంత మందిని నియమించండి. తిరుగుబాటుదారులతో యుద్ధము చేస్తున్నప్పుడు అబూబక్ర్ **అల్‌హర్బు ఖుద్‌అతున్** అనగా 'యుద్ధము మోసము' అనే సూత్రమును పాటించిరి. అనగా సైన్యములకు ఒక ప్రాంతమును ప్రకటిస్తారు కాని ఉద్దేశము మరొకటి వుండేది. ఇలా హ్రజత్ అబూబక్ర్ (రజి) నాయకత్వములో రాజకీయ అనుభవము, విజ్ఞాన అనుభవము, లోతైన అవగాహన, దైవ సహాయము, విజయము వెలువడేది.

ఈ సందర్భంగా అబూబక్ర్ (రజి) రెండు ఆదేశములను వ్రాశారు. ఒకటి అరబ్ తెగల పేరున కాగా మరొకటి సైనికాధికారుల మార్గదర్శనము కొరకు. హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ పుస్తకము 'సిర్రుల్ ఖిలాఫహ్'లో అరబ్ తెగల పేరున వ్రాసిన ఉత్తరమును ప్రస్తావిస్తు ఇట్లు తెలిపిరి. ఇక్కడ ఆ ఉత్తరమును పొందుపర్చుట సముచితమని మేము భావిస్తున్నాము. తద్వారా పుణ్య క్షేత్రముల

ఆచారము, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సకల సున్నత్ (పద్ధతు)లను రక్షించుటలో హజ్రత్ అబూబక్ర్ (రజి) స్థిరత్వమును చూసి (ముస్లిములు) విశ్వాసము, విజ్ఞానములో ప్రగతి సాధించగలరు.

ఈ ఉత్తరము దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఖలీఫా అయిన అబూబక్ర్ నుండి ప్రతి సామాన్య, ప్రముఖుని కొరకు వ్రాయబడెను....గుర్తుంచుకోండి. అల్లాహ్ తఆలా హజ్రత్ ముహమ్మద్ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను తన వద్ద నుండి సత్యమును ప్రసాదించి తమ ప్రజల కొరకు శుభవార్త నిచ్చువారిగా, భయపెట్టువారిగా పంపెను. అల్లాహ్ ఆదేశముతో అతని వైపు ఆహ్వానించుటకు, బ్రతికి వున్న ప్రతి ఒక్కరిని హెచ్చరించుటకు, అవిశ్వాసులు శిక్షించబడుటకు ప్రకాశించు సూర్యుని వలె చేసి పంపెను. ఎవరైతే ఈ సందేశమును ఎదురించిరో వారితో వారు స్వచ్ఛందంగా లేక అయిష్టతతో ఇస్లాంలో చేరనంత వరకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యుద్ధము చేసిరి. అల్లాహ్ ఆదేశమును స్థాపించి, సమాజమునకు మేలు కలిగించి, తమ బాధ్యతను నెరవేర్చిన అనంతరం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అస్తమించిరి. అల్లాహ్ తఆలా వారి సల్లంకు, ముస్లిములకు ఒక పుస్తకము అందించి అందులో ఈ విషయమును చాలా స్పష్టంగా తెలిపినాడు....కావున అల్లాహ్‌తో భయపడాలని, అల్లాహ్ వద్ద మీ కొరకు కేటాయించబడిన ప్రతిఫలమును పొందాలని, మీ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మీకు అందించిన బోధను పాటించాలని నేను గట్టిగా చెప్తున్నాను. మీరు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మార్గదర్శనమును పాటించండి, దైవ ధర్మమును గట్టిగా పట్టుకోండి. ఎందుకనగా అల్లాహ్ సన్మార్గము ప్రసాదించనివాడు దుర్మార్గుడు. అల్లాహ్ రక్షించని వాడు ఆపదలో పడును. అల్లాహ్ సహకరించని వాడు అచేతనుడు. కనుక అల్లాహ్ ద్వారా సన్మార్గము పొందినవాడే పుణ్యుడు. అతడు దుర్మార్గుడని నిర్ణయించిన వాడు దుర్మార్గుడు...అతను ప్రపంచములో చేసిన ఏ కర్మ కూడ అతడు ఇస్లాం స్వీకరించనంత వరకు ఇహపరలోకములో ఆమోదించబడదు. మీలోని కొందరు ఇస్లాం స్వీకరించిన తర్వాత, దానిని ఆచరించిన తర్వాత అల్లాహ్ తఆలాను మోసం చేస్తూ, ఈ విషయములో మూర్ఖత్వము ప్రదర్శిస్తు, షైతాన్ మాటలను ఆచరిస్తు తమ ధర్మమును వీడినారని నాకు తెలిసినది....నేను ముహాజిర్లు, అన్సార్, సత్కర్మలు పాటిస్తున్న తాబియీన్ (ద్వితీయ కాలపు ముస్లిముల) సైన్యముపై ఫలానా వ్యక్తిని నియమించాను. అల్లాహ్ సందేశము వైపు పిలువనిదే ఎవరితోనైనా సరే యుద్ధము చేయకూడదని, అతనిని హత్య చేయకూడదని నేను అతనికి ఆదేశమిచ్చాను. కనుక ఈ సందేశమును స్వీకరించి, అంగీకరించి, తిరుగుబాటును విడిచి, సత్కర్మలు చేయువానిని తమలో కలుపుకొని, అతనికి సహకరించవలెను. ఎవరైతే తిరగబడతారో అతనితో యుద్ధము చేయాలని, వారిలో పట్టుబడిన వారిని వదలకూడదని, వారిని అగ్నితో ఆహుతి చేయాలని, సాధ్యమైన ప్రతి పద్ధతిలో వారిని హతమార్చాలని, స్త్రీలను, పిల్లలను బంధించాలని, ఇస్లాం స్వీకరించనిదే ఎవరిని విడిచి పెట్టకూడదని నేను ఆదేశించాను. అనుసరించిన వారికి మేలు జరుగును. నిరానకరించన వారు అల్లాహ్‌ను ఓడించలేరు. నేను నా దూతకు నా ఈ ఉత్తరమును మీలోని ప్రలి గుంపులో చదివి వినిపించాలని ఆదేశించాను. అజాన్ పలుకడమే ఇస్లాం స్వీకరించు సంకేతము. కావున ముస్లిములు అజాన్ ఇచ్చినప్పుడు వారు కూడ అజాన్ ఇవ్వవలెను. అజాన్ వినిపించినచో దాడి సలుపకూడదు. అజాన్ ఇవ్వనివారిపై త్వరగా దాడి చేయండి. అజాన్ ఇచ్చిన తర్వాత వారు తమ విధులు నిర్వహించాలని సూచించండి. అప్పుడు వారు నిరాకరించినచో వెంటనే వారిపై దాడి చేయండి. ఒప్పుకొన్నచో స్వీకరించండి.

హజ్రత్ అబూబక్ర్ (రజి) రెండవ ఉత్తరము 11 సైనికాధికారుల పేరున వ్రాశారు. ప్రతి

నాయకునికి గట్టిగా ఇట్లు ఆదేశించిరి. వారు ప్రతి విషయములో భాహ్యాంతరముగా అల్లాహ్ భక్తిని అవలంభించండి. సాధ్యమైనంత వరకు అల్లాహ్ పట్ల కృషి చేయుట, ప్రజలతో యుద్ధము చేయవలెను. తిరుగుబాటుకు పాల్పడిన, ఇస్లాంను వీడి, షైతాన్ కోరికలను అనుసరిస్తున్న వారికి మొట్టమొదట ఇస్లాం సందేశము అందించి వారికి సాకు లేకుండా చేయవలెను. వారు దీనిని స్వీకరించినచో వారితో యుద్ధము చేయకండి. వారు స్వీకరించనిచో వారు ఓటమి అంగీకరించనంత వరకు వారిపై దాడి చేయండి. అనంతరం వారికి వారి హక్కులు, బాధ్యతలు తెలుపండి. వారిపై విధించబడిన దానిని వారితో వసూలు చేయండి. వారి హక్కులు వారికి చెల్లించండి. నిరాకరించిన వానితో యుద్ధము చేయండి. వారిపై అల్లాహ్ మీకు విజయము ప్రసాదించినచో వారిని ఆయుధములు, అగ్నితో గట్టిగా హత్య చేయండి.

డాక్టర్ ముహమ్మద్ సలాబీ ఇట్లు వ్రాసిరి. తిరుగుబాటుదారులను అగ్నితో ఆహుతి చేయాలని ఈ ఉత్తరముతో గలదు. ఎవరినైనా ఆహుతి చేస్తూ శిక్షించుట ధర్మబద్ధం కాదు. అగ్నితో శిక్షించుట కేవలం అల్లాహ్‌కే తగును. కాని ఈ దుష్టులు విశ్వాసులతో ఇలాగే వ్యవహరించినందుకు వారిని ఆహుతి చేయాలని ఇచట ప్రతీకారముగా ఆదేశించబడెను. ఎవరు ఏ విధంగా చేస్తారో వారిని అలాగే శిక్షించవలెనని, ప్రతీకారము తీర్చుకోవలెనని పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ తఆలా ఆదేశించెను. తిరుగబాటు దారులు ముస్లిములను ఆహుతి చేస్తూ వారిని ఘోరమైన పద్ధతిలో హత్య చేయు నేరమునకు పాల్పడిరి. కావున వారిని అలాగే హత్య చేయాలని, వారు ముస్లిములతో ఎలా వ్యవహరించారో వారితో అలాగే వ్యవహరించవలెనని హ్రజత్ అబూబక్ర్ (రజి) ఆదేశించిరి.

ఈ ప్రస్తావన ఇంకా కొనసాగునని హుజూరె అన్వర్ తెలిపిరి. రమజాన్‌లో ఇతర ఖుత్బాలు కూడ మధ్యలో రావచ్చును. కనుక సమయము పట్టే అవకాశమున్నది. కావున దీని గురించి తర్వాత వచ్చే ఖుత్బాలో వివరములు ప్రస్తావించబడును. ఇన్షాఅల్లాహ్

**అల్ హందులిల్లాహి నహ్మదుహు వనస్తఈనుహు వనస్తఘ్ఫిరుహు వ నూమిను బిహి వ నతవక్కలు అలైహి వ నవూజు బిల్లాహి మిన్ షురూరి అన్ఫుసినా వ మిన్ సయ్యిఆతి ఆమాలినా మఁయ్యహ్దిహిల్లాహు ఫలా ముజిల్లలహు వమఁయ్యుజ్లిల్‌హు ఫలా హాదియలహు వనష్హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వనష్హదు అన్న ముహమ్మదన్ అబ్దుహు వ రసూలుహు. ఇబాదల్లాహి రహిమకుముల్లాహి ఇన్నల్లాహ యఅమురు బిల్ అద్లి వల్ ఇహ్సాని వ ఇయితా ఇజిల్ ఖుర్బా వ యన్హా అనిల్ ఫహ్షాఇ వల్ మున్కరి వల్ బఘిఇ యఇజుకుం లఅల్లకుం తజక్కరూన్. ఉజ్కురుల్లాహ యజ్కురుకుం వద్ఊహు యస్తజిబ్‌లకుం వలజిక్రుల్లాహి అక్బర్.**

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

| From, | To, |
|---|---|
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |